www.prajasakti.com

ప్రజాశక్తి

సోమవారం 27 జనవరి 2025

5

తిరుపతి



భారత రాజ్యాంగాన్ని రక్షించండి

సిపిఎం, అఖిలపక్ష రైతు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన

వెంకటగిరిలో

ప్రజాశక్తి - వెంకటగిరి: భారత రాజ్యాంగాన్ని రక్షించాలని సిపిఎం తిరుపతి జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు పిలుపు నిచ్చారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా కోర్టు సెంటర్ ఏపీపీ ప్రకృతి కుమార్ ఆధ్వర్యంలో రాజ్యాంగ పీఠికను చదివి ప్రమాణం చేయించారు. అందరి దగ్గర భారత రాజ్యాంగాన్ని రక్షిస్తామని కాపాడుతామని లౌకికవాదానికి కట్టుబడి ఉంటామని ప్రమాణం చేయించడం జరిగింది. అనంతరం సంపిఎం జిల్లా కార్యదర్శిని శాలువా కప్పి సత్కరించారు. అనంతరం వెంకటగిరి కాసిపేట సిఐటియు ఆఫీసు నుండి 'భారత రాజ్యాంగాన్ని రక్షించండి కాపాడండి లౌకిక వాదాన్ని కాపాడండి..' అంటూ నినాదాలు చేస్తూ సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో వెంకటగిరి పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వందవాసి నాగరాజు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రమాదంలో పడిందని దాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై వుందన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం చాలా గొప్పదన్నారు. విభిన్న మతాలు విభిన్న జాతులు , కులాలు వివిధ ప్రాంతాలు వారు అందరూ అన్నదమ్ముల్లాగా కలిసిమెలిసి ఉండే విధంగా రాజ్యాంగం లో పొందుపరిచి ఉన్నారని అన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మత విద్వేషాలను రెచ్చగొట్టే పని చేస్తోందన్నారు. రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తోందన్నారు. రైతులను కూలీలుగా మార్చేస్తున్నారన్నారు. రైతుల పంటకు గిట్టుబాటు ధర లేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అన్నారు. కార్మిక చట్టాలు రద్దు చేసి లేబర్ కోడ్స్ తీసుకొచ్చారన్నారు. దీని వల్ల కార్మిక చట్టాల్లో గతంలో సాధించుకున్న హక్కులన్నీ వర్తించవన్నారు. లేబర్ కోడ్స్ ను రద్దు చేసే వరకు పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. సెక్యులరిజాన్ని కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ సిఐటియు తిరుపతి జిల్లా అధ్యక్షులు వడ్డిపల్లి చెంగయ్య, సిపిఎం బంగారుపేట శాఖ కార్యదర్శి ఐలా భాస్కర్, కృష్ణయ్య, రమణయ్య,ఆజాద్ చంద్రశేఖర్, సిఐటియు నాయకులు సుబ్రహ్మణ్యం పెంచలయ్య చిరంజీవి శివ వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

తిరుపతిలో ర్యాలీ

తిరుపతి టౌన్: రైతు వ్యతిరేక విధానాలు కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు విరమించుకో వాలని కోరుతూ రైతు సంఘం , సిఐటియు, వ్యవసాయ, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఢిల్లీ ఎస్కేఎం ఇచ్చిన పిలుపులో భాగంగా అఖిలపక్ష రైతు సంఘాలు ఆధ్వర్యంలో ఆదివారం తిరుపతిలోని జ్యోతిరావు పూలే విగ్రహం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు స్కూటర్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో రైతు సంఘం నాయకురాలు హేమలత, రైతు సంఘం నాయకులు రామిశెట్టి వెంకయ్య, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రామానాయుడు, రైతు సంఘం నాయకుడు గోపాల్ రెడ్డి, జయచంద్ర, వేణు, ఎన్‌డి రవి, చంద్రశేఖర్ రెడ్డి , రాధాకృష్ణ, చిన్న, నరేంద్ర, బుజ్జి, బాలాజీ, రమేష్, రాజా పద్మనాభరెడ్డి పాల్గొన్నారు

సత్యవేడులో

సత్యవేడు: రైతుల పంటల మద్దతు ధరకు పార్లమెంటులో చట్టం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి జనార్ధన్ డిమాండ్ చేశారు. సత్యవేడు నియోజకవర్గ కేంద్రంలో ఆదివారం స్కూటర్ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహం నుండి ప్రారంభమైన స్కూటర్ ర్యాలీ గాంధీ విగ్రహం మీదుగా శ్రీకాళహస్తి బస్టాండ్ వరకు వెళ్లి సత్యవేడు బస్టాండ్ వద్ద ముగిసింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మెలుగు రమేష్, జిల్లా కమిటీ సభ్యులు నాగలాపురం నాగరాజు, రైతు సంఘం జిల్లా నాయకులు మునిశంకర్, కార్మిక సంఘం కార్మిక నాయకులు తిరుమలరెడ్డి, మునుస్వామి, కెవిపిఎస్ నాయకులు కృష్ణయ్య , దినకరన్, శేఖర్ పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి: మోడీ ప్రభుత్వం దేశాభివృద్ధికి చేస్తున్న కృషి మాత్రం శూన్యమని సీపీఎం నాయకులు విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ శ్రీకాళహస్తి పట్టణంలో సీపీఎం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్పొరేట్ అనుకూల విధానాలను ఖండించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య, ప్రాంతీయ కార్యదర్శి గంధం మణి, పెనగడం గురవయ్య, రాధమ్మ, సంక్రాంతి వెంకటయ్య, వెంకటేష్, రాజా పాల్గొన్నారు.

శ్రీకాళహస్తిలో

అంగరంగ వైభవంగా గణతంత్ర దినోత్సవం

- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు, శకటాలు, స్టాల్స్
- ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన డాగ్ షో

పోలీసు డాగ్ వద్ద గౌరవ వందనం స్వీకరిస్తున్న కలెక్టర్

గౌరవ వందనం స్వీకరిస్తున్న కలెక్టర్

తిరుమలలో

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: అంగరంగ వైభవంగా పండుగ వాతావరణంలో 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు స్థానిక పోలీస్ పెరేడ్ మైదానంలో నిర్వహించగా ముఖ్యఅతిథిగా కలెక్టర్ డాక్టరు ఎస్ వెంకటేశ్వర్ పాల్గొన్నారు. వేదిక వద్దకు చేరుకున్న కలెక్టర్ కు ఎస్పీ హర్షవర్ధన్ రాజు స్వాగతం పలికారు. కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జాతీయ గీతాలాపన అనంతరం పోలీస్ పెరేడ్ మైదానంలో జిల్లా కలెక్టర్, ఎస్పి తో కలసి ఓపెన్ టాప్ వాహనంలో పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం కలెక్టర్ జిల్లా ప్రగతి నివేదికను సభను ఉద్దేశించి ప్రసంగించారు.

ప్రభుత్వ అభివృద్ధి పథకాల శకటాలు

విద్యాశాఖ, డ్వామా, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ, క్యాన్సర్ స్క్రీనింగ్ బస్సు, 108, 104, పర్యాటక శాఖ, పరిశ్రమల శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, స్కిల్ డెవలప్మెంట్, పీఎం విశ్వకర్మ, పీఎం ఇంటర్న్ షిప్, హౌసింగ్, స్వర్ణాంధ్ర విజన్ 2047, వ్యవసాయ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, మున్సిపల్ కార్పొరేషన్ సంచార పశువైద్యశాల, పశు ఆరోగ్య శిబిరాలుపై శకటాలను ప్రదర్శించారు. వీటిలో మొదటి బహుమతి డి ఆర్ డి ఎ , హౌసింగ్ ప్లానింగ్, రెండో బహుమతి, డ్వామా, మున్సిపల్ కార్పొరేషన్, మూడో బహుమతి వ్యవసాయ శాఖ కైవసం చేసుకున్నాయి. స్పెషల్ బహుమతిని పోలీస్ డిపార్ట్మెంట్ వారికి వరించింది.

ఆకట్టుకున్న పోలీస్ జాగిలాల ప్రదర్శన

ఈ సందర్భంగా నిర్వహించిన పోలీసు జాగిలాల ప్రదర్శన ఆకట్టుకుంది.

సాంస్కృతిక కార్యక్రమాలు : ఈ సందర్భంగా పలు పాఠశాలల, కళాశాల విద్యార్థిని, విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

500 మందికి ప్రశంసా పత్రాలు, మెడల్స్ బహూకరణ

ప్రతిభ కనబరిచిన జిల్లా అధికారులకు, ఉద్యోగులకు, పోలీస్ అధికారులకు సిబ్బంది సుమారు 500 మందికి ప్రశంస పత్రాలను, పోలీస్ మెడల్స్ ను అందించారు. అనంతరం ఫ్లెమింగో ఫెస్టివల్ 2025 విజయవంతం చేయడంలో పాల్గొన్న అధికారులకు ప్రశంసా పత్రాలను కలెక్టర్ అందించారు.

వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్, జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, నగరపాలక కమిషనర్ మౌర్య, ఎస్పీ హర్షవర్ధన్ రాజు లతో కలిసి పరిశీలించగా గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, డీఆర్ఓ నరసింహులు, ఆర్ డి ఓ లు రామ్మోహన్, భాను ప్రకాష్ రెడ్డి, కిరణ్మయి తదితర అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.

ఉన్నతి పథకం ద్వారా ఎస్సి స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఐదుగురికి ఆటోలను పంపిణీ చేశారు. 2198 స్వయం సహాయక సంఘాల లోని 20,300 మంది సంఘ సభ్యులకు బ్యాంకు లింకేజీ , శ్రీనిధి, ఉన్నతి పథకాల లబ్దిదారులకు రూ. 279.3 కోట్లు, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ద్వారా మహిళా సంఘాలకు రూ.2.72 కోట్ల రుణాల మెగా చెక్కు లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. సూక్ష్మ నీటి సాగు పథకం ద్వారా ఏడు మంది రైతులకు కలిపి డ్రిప్ ఇరిగేషన్ పరికరములను అందజేసారు. ఈ వేడుకల్లో తిరుపతి, చంద్రగిరి, నగిరి,సత్యవేడు, కాళహస్తి శాసన సభ్యులు ఆరని శ్రీనివాసులు, పులివర్తి నాని, గాలి భాను ప్రకాశ్, కోనేటి ఆదిమూలం, బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం, జిల్లా అధికారులు జిల్లా ప్రజలు, పాఠశాలల విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు, సీనియర్ సిటిజన్లు పాల్గొన్నారు. కార్యక్రమాల అనంతరం కలెక్టర్ జిల్లా అధికారులకు తేనేటి విందును కల్పించి, అధికారులను అభినందించారు.

తిరుమల : భక్తుల నుండి టిటిడి అమలు చేస్తున్న వివిధ ఏర్పాట్లపై ఎప్పటికప్పుడు ఫీడ్‌బ్యాక్ సిస్టం ద్వారా శ్రీవారి సేవకుల సహాయంతో అభిప్రాయ సేకరణ చేస్తూ వారికి మరింత సౌకర్యవంతమైన దర్శనం, ఇతర వసతులు పారదర్శకంగా కల్పించడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు టీటీడీ అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి అన్నారు. తిరుమలలోని గోకులం విశ్రాంతి భవనం ప్రాంగణంలో ఆదివారం ఉదయం 76వ గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న అదనపు ఈవో జాతీయ జెండాను ఎగురవేసి జెండా వందనం చేశారు. ఈ కార్యక్రమంలో సిఇ సత్యనారాయణ, విజివోలు రాంకుమార్, సురేంద్ర అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

తిరుపతి సిటీ: ఉద్యోగులు సమాజ అభివృద్ధి కృషి చేయాలని ఈఎస్ఐ సూపరింటెండెంట్ శ్యామ్ బాబు ఇఎస్ఐ ఆస్పత్రిలో ఆదివారం త్రివర్ణ పతకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ ఎవిఎస్. ప్రసాద్, స్పెషలిస్ట్ డాక్టర్స్ కె శ్రీధర్, పి రమేష్ కుమార్ పాల్గొన్నారు. ఉత్తమ సేవలకు కలెక్టర్ నుండి ప్రశంసా పత్రాలు అందుకున్న సివిల్ సర్జన్ స్పెషలిస్ట్ డాక్టర్ కె పద్మావతి, కార్యాలయపు లే సెక్రటరీ అధికారి ఎం నారాయణప్ప లకు ఆసుపత్రి డాక్టర్లు, సిబ్బంది పెద్ద ఎత్తున శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. ఆసుపత్రిలో ఉత్తమ సేవలు అందించిన డాక్టర్. పి గోపినాథ్ రెడ్డి, నోయల్ వినోద్ కుమార్, హెడ్ నర్స్ డి విజయకుమారి, సిబ్బంది శ్రీధర్, పి సునీత, ఎస్ సుబ్రహ్మణ్యం , జె బాలాజీ, హౌస్ కీపింగ్ సిబ్బంది ఇందిరా, చంద్ర, శ్రీనివాస్ తదితరులకు మెడికల్ సూపరింటెండెంట్ పశంసా పత్రాలు, ఆట, పాటల్లో పాల్గొన్న వారికి బహుమతులు అందించారు.

తిరుపతిలో

గూడూరు టౌన్ : గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, ఎమ్మెల్యే సునీల్ కుమార్ గణతంత్ర వేడుకల్లో పాల్గొన్నారు . సబ్ కలెక్టర్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే సునీల్ కుమార్, డీఎస్పీ గీత ,తహసిల్దారు చంద్ర శేఖర్ ,మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిలుగా హాజరయ్యారు. చిన్నారులు ప్రదర్శించిన దేశభక్తి గీతాల సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. పలు శాఖలో విశిష్ట సేవలు అందించిన వారికి సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, ఎమ్మెల్యే సునీల్ కుమార్ , డీఎస్పీ గీత ప్రశంసా పత్రాలు అందించారు. తహశీల్దారు కార్యాలయంలో తాహశీల్దారు చంద్రశేఖర్, పురపాలక కమిషనర్ వెంకటేశ్వర్లు, డిఎస్పి గీత కుమారి జెండా ఎగరవేశారు.

తిరుపతి సిటీ: కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కస్తూరిబా గాంధీ కేంద్ర ట్రస్ట్ ఛైర్మన్ పిసి రాయల్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సామంచి శ్రీనివాస్, మధుసూదన్, కృష్ణమూర్తి, సుబ్రహ్మణ్యం రెడ్డి, రత్నశేఖర్ పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి: స్థానిక ఆర్డీవో కార్యాలయంలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, ఆర్డీవో భానుప్రకాష్ రెడ్డి జెండా ఎగుర వేశారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ చూపిన పలువు అధికారులకు ప్రశంసా పత్రాలు అందించారు. శ్రీకాళహస్తి కోర్టు ఆవరణలో జిల్లా జడ్జి శ్రీనివాస్, శ్రీకాళహస్తి, తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు లక్ష్మీ నారాయణ, సీఆర్ రెడ్డి డిగ్రీ కాలేజీలో కరస్పాండెంట్ రాజగోపాల్ రెడ్డి, కాంగ్రెస్ కార్యాలయంలో నియోజవర్గ సమన్వయకర్త తలపా దామోదర్ రెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు.

తడ: మండలంలోని కాశింగాడు కుప్పం యంపియూ పి స్కూలులో గణతంత్ర దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో కారూరు యంపిటీసి జీవ, గ్రామ పెద్దలు సుందర్ రెడ్డి, నీలకంఠం, కళానిధి, కాశింగాడు కుప్పం, బాలకృష్ణాపురం జూరీలు ,ప్రధానోపాధ్యాయులు రఘురామయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

చిన్నగొట్టిగల్లు: మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేట్ కార్యాయాల్లో గణతంత్ర వేడుకలు నిర్వహించారు. తహశీల్దారు జనార్ధనరాజు, సిబ్బంది , ఎంపిడీఓ గిడ్డయ్య, సిబ్బంది, సాయిరాం స్కూల్ జనార్దన రెడ్డి, గీతాంజలి స్కూల్ గిరికుమార్ రెడ్డి, నారాయణ స్కూల్ మోహన్ సర్పంచులు సాకిరి భూపాల్, సింహాల మోహన్, మట్లి శశి ప్రియ, నాగ చెంగమ నాయుడు, వారివారి కార్యాలయాల్లో జెండా ఆవిష్కరించారు. నాయకులు కొట్టే శివకుమార్, బెల్లంకొండ మురళి, ఆర్వీ రమణారెడ్డి, సంద్రా మోహన్ రెడ్డి, చిట్టెమ్మ, వెంకటరత్నం, సేనాపతి, వెంకి, మల్లిఖార్జున, గువ్వల నాగిరెడ్డి, సి మునస్వామి నాయుడు, బి కుమారస్వామిరెడ్డి వారివారి పంచాయతీల్లో గణతంత్ర దినోత్సవం నిర్వహించారు.

తిరుపతి టౌన్: విధి నిర్వహణలో నిజాయితీతో పనిచేసి ప్రజలకు సేవలు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్క ఉద్యోగి పైన ఉందని తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య అన్నారు. ఆదివారం తుడా కార్యాలయంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉపాధ్యక్షులు పాల్గొని త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. కాగా పెరేడ్ గ్రౌండ్ లో కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ చేతులు మీదుగా తుడా ఈఈ రవీంద్ర ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ వెంకట నారాయణ, సూపరింటెండెంట్ ఇంజినీర్ కృష్ణారెడ్డి, సి.పి.ఓ. దేవి కుమారి, ఎల్.ఏ.ఓ.మాలతి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయ ఆవరణలో ఆదివారం నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కమిషనర్ ఎన్.మౌర్య త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మేయర్ డాక్టర్ శిరీష, కార్పొరేటర్లు ఆంజనేయులు, నారాయణ, అన్నా అనిత, రేవతి, కుమారి, కో ఆప్షన్ మెంబర్ శ్రీదేవి లు పాల్గొని అమరవీరులకు నివాళులు అర్పించారు. నగరపాలక సంస్థ లో విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ చూపిన ఉద్యోగులకు ప్రశంస పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసికుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారి సేతుమాధవ్, డి.ఈ.లు, సూపరింటెండెంట్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

తిరుపతి అబూబకర్ షాది మహల్‌లో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ మహబూబ్ బాషా ఆధ్వర్యంలో తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా విచ్చేసి గణతంత్ర వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి దంపూర్ భాస్కర్, రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం పాల్గొన్నారు. స్థానిక టీటీడీ ఎస్ జి ఎస్ హై స్కూల్ లో హెడ్మాస్టరు చంద్రయ్య అధ్యక్షతన ఘనంగా రిపబ్లిక్ డే ఉత్సవాలు జరిగినాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉయ్ సపోర్ట్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు,ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ విస్డం క్లబ్ తిరుపతి ప్రెసిడెంట్, రీజనల్ డైరెక్టర్ తహసునిసా బేగం, విశిష్ట అతిదులుగా డాక్టర్ పి వెంకటేశ్వర్లు, డాక్టర్ పి సన్నీ, మోహన్ మూర్తి, సాయి లక్ష్మీలతా, నాదముని, రామ్ గోపాల్ పాల్గొన్నారు.

పుత్తూరు టౌన్ : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ బి చంద్రమౌళి, ఎన్‌సిసి విద్యార్థులు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కోటేశ్వరయ్య, ఎన్‌సిసి విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

బుచ్చినాయుడు కండ్రిగ: మండల తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు ఐ సుబ్రహ్మణ్యంద ఎంపీడీవో త్రివిక్రమారావు, ఎస్ఐ విశ్వనాథ నాయుడు, ఎంఈవోలు రవీంద్రనాథ్ మునిసుబ్రహ్మణ్యం, బిఎన్ కండ్రిగ జెడ్‌పి ఉన్నత పాఠశాలలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు పూడి ధనంజయలు, ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో ఆయా వసతి గృహ అధికారులు జెండా ఆవిష్కరించారు.

దొరవారిసత్రం: దొరవారి సత్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య సిబ్బంది సమక్షంలో త్రివర్ణ పతాకం ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ సంపూర్ణమ్మ, పిహెచ్ఎన్ శ్రీదేవి,హెచ్ వి మైథిలి,స్టాఫ్ నర్స్ భారతి లక్ష్మి,ఎం ఎల్ హెచ్ పి రాజేశ్వరి, పావని,హెచ్ ఏ రత్నయ్య, ఏఎన్ఎం వెంకమ్మ, శ్రావణి, డోరతి, వజ్రమ్మ, రుక్మిణి, సౌజన్య, రమణమ్మ, అమరావతి, మల్లీశ్వరి, ఎల్ టి మురళి, ఫార్మసిస్ట్ మమత, సానిటరీ అటెండర్ చందు, ఎఫ్ ఎన్ ఓ నాగమ్మ, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

సత్యవేడు: శ్రీసిటీలో గణతంత్ర వేడుకలు వేడుకగా నిర్వహించారు. బిజినెస్ సెంటర్ వద్ద శ్రీసిటీ డిఎస్పి బి.వి.పైడేశ్వరరావు మువ్వన్నెల జాతీయ జెండాను ఎగురవేశారు. శ్రీసిటీ సెక్యూరిటీ అధికారి మునిమోహన్ ఆధ్వర్యంలో సెక్యూరిటీ సిబ్బంది ఆకట్టుకునేలా కవాతు నిర్వహించారు. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తన సందేశంలో అందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. శ్రీసిటీ సెక్యూరిటీ హెడ్ రమేష్, వైస్ ప్రెసిడెంట్ (కస్టమర్ రిలేషన్స్) సి. రమేష్ కుమార్ కార్యక్రమాలను పర్యవేక్షించారు. శ్రీసిటీ ఉద్యోగులతో పాటు వివిధ పరిశ్రమల ఉన్నతాధికారులు, ఉద్యోగులు, చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు, చిన్నారులు పాల్గొన్నారు.

క్యాంపస్ : భారత రాజ్యాంగ హక్కులు ప్రతి ఒక్కరికి చేరాలని ఎస్వియూ ఇన్‌ఛార్జి విసి ఆచార్య సిహెచ్ అప్పారావు అన్నారు. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఎన్టీఆర్ స్టేడియంలో, ఎస్వియూ క్యాంపస్ స్కూల్ లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను త్రివర్ణ పతకాన్ని ఎగురవేసి జెండా వందనం చేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ భూపతి నాయుడు, వర్సిటీ ప్రిన్సిపల్స్ రామకృష్ణారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఓవి రెడ్డి, సుధారాణి, నరసింహ, రమేష్ బాబు, గౌరీ శంకర్ రెడ్డి, గణేష్, శివశంకర్ రెడ్డి, ఇంజనీర్ తాండవ కృష్ణ, కల్చరల్ కోఆర్డినేటర్ పత్తిపాటి వివేక్, పరిశోధకులు, విద్యార్థిని విద్యార్థులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు. శ్రీ వేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయం 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఉప కులపతి ఆచార్య రాణీ సదాశివమూర్తి ఆధ్వర్యంలో పతాక ఆవిష్కరణ చేసి, వందనం చేసారు. జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలోని క్రీడాప్రాంగణంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విసి ప్రొ.జి.యస్.ఆర్ క్రిష్ణమూర్తి, ముఖ్యాతిథి ఏ బి ఆర్ ఎస్ ఎం జాతీయ సెక్రటరీ గుంతా లక్ష్మణ్ కలిసి జాతీయ పతాకావిష్కరణ చేశారు. వీక్ష ది స్కూల్‌లో స్థానిక బైరాగిపట్టెడల అర్చి నందు వీక్ష ది స్కూల్ లో భారత దేశ ఔన్నత్యానికి చిహ్నంగా త్రివర్ణ పతాకాన్ని ఎగరవేసి గణతంత్ర దినోత్సవం ప్రాధాన్యతను పిల్లలకు చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ మెట్టపల్లి విమల, తదితరులు పాల్గొన్నారు. శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలను కళాశాల అధ్యక్షులు డాక్టర్ సి భువనేశ్వరి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి అందరూ జెండా వందనం చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రశంసా పత్రం అందుకుంటున్న ఎన్టీఆర్ తెలుగు గంగ, గాలేరు నగరి చీఫ్ ఇంజనీర్ మల్లికార్జున్‌రెడ్డి

కమిషనర్ నుండి ప్రశంసా పత్రం అందుకుంటున్న తుడ ఉపప్రణాళికాధికారి వాసుదేవనాయుడు

కలెక్టర్ నుండి ప్రశంసా పత్రం స్వీకరిస్తున్న తిరుపతి కార్పొరేషన్ కమిషనర్ మౌర్య

తుడ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు రవీంద్రయ్య

ప్రభుత్వ భూమి కబ్జా

- రూ. కోటిపైనే విలువ
- గతంలో నాయకుల పోరాటం
- రెవెన్యూ రికార్డులు ట్యాంపరింగ్.. ఆన్‌లైన్‌లో నమోదు
- పట్టించుకోని రెవెన్యూ అధికారులు

ప్రజాశక్తి -రామచంద్రాపురం(చంద్రగిరి): చంద్రగిరి మండలం చంద్రగిరి గ్రామ రెవెన్యూ శాఖలో రూ. కోటి రూపాయల ప్రభుత్వ భూమి కబ్జా అవుతున్నా రెవెన్యూ అధికారులు పట్టించుకోలేదు. చంద్రగిరి గ్రామ రెవెన్యూ లెక్క దాఖలాలో సర్వే నెంబర్ 1513 /8 లో 2009వ సంవత్సరంలో ఇందిరమ్మ కాలనీ ఏర్పాటు చేయడానికి అప్పటి రెవెన్యూ అధికారులు ఆ భూమిని ప్రభుత్వ భూమిగా మార్చి స్వాధీనం చేసుకున్నారు. ఆ విస్తీర్ణంలో పేద ప్రజలకు ఇంటి పట్టాలను మంజూరు చేసి పక్క గృహాలను నిర్మించుకున్నారు. మిగిలిన 47 సెంట్లు ప్రజా ప్రయోజనాల కోసం గతంలో రెవెన్యూ అధికారులు కేటాయించారు. ఆ భూమి విలువ సుమారు కోటి రూపాయల పై మాటే. ఆ 47 సెంట్లు భూమిని చంద్రగిరి తహశీల్దారు శివరాం సుబ్బయ్య , కే విజయలక్ష్మి పేరున రెండు నెలల క్రితం 'మీ భూమి'ఆన్‌లైనులో నమోదు చేశారు. మీ భూమిని ఆన్‌లైనులో పెట్టడం కోసం భారీ మొత్తంలో ముడుపులు చేతులు మారినట్లు స్థానికులు పేర్కొంటున్నారు. అధికార ప్రతిపక్ష పార్టీలలో వున్న కొంత మంది పార్టీలకు అతీతంగా విలువైన ప్రభుత్వ భూమిని కబ్జా చేయటానికి చేతులు కలిపిన వైనం చంద్రగిరిలో చోటు చేసుకుంది.

గత వైసిపి పాలనలో ఓ ప్రజా ప్రతినిధి భూమిలో పాగావేయటానికి ప్రయత్నిస్తే అప్పటి ప్రతిపక్షం ఇప్పటి అధికారపక్షంలో ఉన్న కొంతమంది నిరసనలు తెలిపి అడ్డుకున్నారు. అయితే అదే భూమి కోసం అప్పటి ఆక్రమణకు ప్రయత్నించిన వారు, అడ్డుకున్న వారిలో కొందరు రెండు వర్గాలు ఏకమై కోటి రూపాయలు విలువచేసే ఆ భూమిలో పాగావేయటానికి ప్రస్తుతం పావులు కదిపారు. రెండు వర్గాలు కలిపి రికార్డుల సృష్టిలో చేతివాటం చూపారు. గత ప్రభుత్వంలో లేని రికార్డును అతి తక్కువ సమయంలో సృష్టించగలిగారు. అయినా అవి అసలు రికార్డులు కావంటూ పలువురు చేసిన ఫిర్యాదులతో రెవెన్యూ భూమి ఆక్రమణను అడ్డుకున్నారు.

కబ్జాకు గురైన చంద్రగిరి అనుపల్లి ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న ప్రభుత్వ భూమి

చంద్రగిరి ఇందిరమ్మ కాలనీ పూతలపట్టు నాయుడుపేట జాతీయ రహదారికి అతి సమీపంలో చంద్రగిరి- అనుపల్లి ప్రధాన రహదారికి ఆనుకుని వుంది. ఇక్కడ భూములకు భలే గిరాకీ వుంది. దీన్ని అదునుగా తీసుకొని కొంతమంది రాత్రికి రాత్రి యంత్రాలతో చదును చేసి పలువురికి విక్రయాలు సాగించిన సందర్భాలు కూడా ఉన్నాయి. అయితే దీనికి భిన్నంగా చంద్రగిరి మల్లయ్య పల్లి ప్రధాన రహదారికి ఆనుకొని ఇందిరమ్మ కాలనీకి వెళ్లే రహదారికి పక్కన డోర్న కంభాల రెవెన్యూ లెక్క దాఖల సర్వే నెంబరు1513/8 లో ఉన్న 47 సెంట్లు భూమిపైన కొందరి కంట పడ్డాయి. కాలనీ ప్రజల భవిష్యత్తు అవసరాల కోసం ఉన్న ఈ భూమిని గతంలో ఆక్రమణకు ప్రయత్నించారు. అయితే ఇప్పటి అధికార పక్షంలో ఉన్న కొందరు ఆ సమయంలో ఆక్రమణను అడ్డుకున్నారు. అప్పుడు అది ప్రభుత్వ భూమి దానికి ప్రస్తుతం రెక్కలు వచ్చాయి. కొందరు చేతివాటంతో ఆ భూమి తమదేనంటూ రికార్డులు సృష్టించారు. ఒక కోటి రూపాయల పైనే విలువ చేసే భూమికి గతంలో లేని రికార్డులు ఎలా వచ్చాయోనని పలువురు సందేహం వ్యక్తం చేస్తూ సోషియల్ మీడియాలో కథనాలు ప్రచారం చేశారు. దీంతో చంద్రగిరి తహశీల్దారు శివరామ సుబ్బయ్య, రెవెన్యూ సిబ్బందిని అప్రమత్తం చేసి ఆక్రమణలను అడ్డుకున్నారు. అయితే వారికి బెదిరింపులు కూడా ప్రారంభమైనట్లు తెలుస్తోంది.

అది ప్రజాప్రయోజనాల భూమి

ఇందిరమ్మ కాలనీ సమీపంలో ప్రధాన రహదారి పక్క ఉన్న 47 సెంట్లు భూమి గతంలో ప్రజా ప్రయోజనాల కోసం ఉంచిన భూమి అని, గతంలో కూడా కబ్జాకు కొందరు పూనుకుంటే అడ్డుకున్నాం.. ప్రభుత్వ భూములను ఆక్రమించటానికి పూనుకుంటే కఠిన చర్యలు తీసుకుంటాం..

- శివరామ సుబ్బయ్య, తహశీల్దారు, చంద్రగిరి.

ఆ భూమికి ఎలాంటి రికార్డులు లేవు

చంద్రగిరి – అనుపల్లి ప్రధాన రహదారికి సమీపంలో ఉన్న 47 సెంట్లు భూమికి ఎవరికి ఎలాంటి రికార్డులు లేవు. ఆ స్థలాన్ని యంత్రాలతో చదును చేస్తున్నట్లు మా దృష్టికి వచ్చి మేము వెళ్లి అడ్డుకున్నాం. పనులు ఆపివేయించాం.. దీనిపై ఏమైనా ఆధారాలు ఉంటే అధికారులకు ఇవ్వాలని చెప్పాం. ఉన్నతాధికారుల దృష్టికి ఈ విషయాన్ని తీసుకుని వెళ్లాను.

- సిద్ధయ్య , గ్రామ రెవెన్యూ అధికారి, దోర్నకంబాల(చంద్రగిరి).

అటవీ సంరక్షణకు పటిష్ట చర్యలు

వేసవి దృష్ట్యా రిజర్వు ఫారెస్ట్‌లో ఫైర్ లైన్స్ ఏర్పాటు : డిఎఫ్ఓ వివేక్

ఇంటర్వ్యూ

ప్రజాశక్తి - తిరుపతి (మంగళం): తిరుపతి జిల్లా అటవీ భూభాగంలో వన్యప్రాణుల సంరక్షణకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని జిల్లా అటవీ శాఖ అధికారి వివేక్ అన్నారు. తిరుపతి జిల్లా అటవీ రేంజ్‌ల పరిధిలో అటవీ సంరక్షణకు, వన్యప్రాణుల భద్రతకు, పచ్చద నం పెంపొందించ డానికి తీసుకుంటు న్న చర్యలను 'ప్రజాశక్తి' నిర్వహించిన ఇంటర్వ్యూలో జిల్లా అటవీశాఖ అధికారి వివేక్ వివరించారు.

ప్రజాశక్తి: వేసవి దృష్ట్యా రిజర్వు ఫారెస్టులో వన్యప్రాణుల సంరక్షణకు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు?

అధికారి: ఈ ఏడాది వేసవిలో ఎండలు ఎక్కువగా ఉన్నాయన్న సమాచారంతో అడవిలో ఉండే వన్యప్రాణుల సంరక్షణకు నీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేయడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేసాం. జిల్లాలోని 8 రేంజ్ ల పరిధిలో నీటి తొట్టెలు, సాసర్ ఫీట్ లు ఏర్పాటు చేస్తున్నాం. నీటి కోసం అడవి నుండి వన్యప్రాణులు జనావాసాలలోకి రాకుండా వాటికి అడవిలోనే సమృద్ధిగా నీరు లభించేలా ఎప్పటికప్పుడు ఏర్పాటు చేసిన నీళ్ల తొట్టెలలో నీరు నింపడానికి చర్యలు చేపట్టాం.

ప్రజాశక్తి: రానున్న వేసవి సందర్భంగా ఫైర్ లైన్స్ ఏర్పాటు చేస్తున్నారా?.

అధికారి: ప్రతి ఏడాదిలాగే వేసవికాలంలో అడవిలో కార్చిచ్చులు ఏర్పడి అటవీ భూభాగం కాలిపోకుండా ఫైర్ లైన్స్ ఏర్పాటు చేస్తున్నాం. అటవీ భూభాగాన్ని బట్టి 3 నుంచి 6 మీటర్ల వరకు వేరు చేస్తాం. ఏటవాలు అటవీ భూభాగంలో ఏర్పాటు చేసే ఫైర్ లైన్స్ వలన కార్చిచ్చు ఏర్పడితే అగ్ని ఒక భూభాగం నుండి మరొక భూభాగానికి గాలి ఎక్కువ అయితే నియంత్రించలేని పరిస్థితులు ఏర్పడతాయి. అదే సమాంతర అటవీ భూభాగంలో అయితే ఫైర్ లైన్స్ ఏర్పాటు వల్ల అటవీ భూభాగం అగ్నికి ఆహుతి కాకుండా నియంత్రించవచ్చు.

ప్రజాశక్తి: పెరుగుతున్న ఏనుగుల సంచారం, జనావాసాల్లోకి వచ్చినప్పుడు నియంత్రించడానికి ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు?.

అధికారి: తిరుపతి జిల్లా అటవీ రేంజి పరిధిలో ఏనుగుల సంచారాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నాం. అడవి లోపల ఒక గుంపు, బయట ప్రాంతాల నుంచి ఒక ఏనుగుల గుంపు మన జిల్లా పరిధిలో ఉన్న అటవీ భూభాగంలో సంచరిస్తున్నాయి. అడవి లోపల ఉండే ఏనుగుల గుంపు బయటకు రావు. కుప్పం, పలమనేరు పరిధిలో నుండి సంచార ఏనుగుల గుంపు తిరుగుతున్నాయి. అవి ఆహార అన్వేషణలో భాగంగా పంట పొలాలపై దాడి చేస్తున్నాయి. ఈ క్రమంలో పొలం దారులు మరణించిన సంఘట నలు మనం చూస్తున్నాం. ఏనుగుల గుంపును అడవిలోకి మళ్లించడానికి తిరుపతి జిల్లా అటవీ శాఖ పరిధిలో 20 మంది ఎలిఫెంట్ ట్రాక్టర్స్ ఉన్నారు. సమర్థవంతంగా ఏనుగుల గుంపును అడవిలోకి మళ్లించడానికి, జనావాసాల్లోకి రాకుండా చేయడానికి 50 మంది ఎలిఫెంట్ ట్రాక్టర్స్ అవసరం ఉంది. దీనిపై ఇప్పటికే ఉన్నతాధికారులకు నివేదికలు అందించాం. ఏనుగుల గుంపును అడవిలోకి మళ్ళించడానికి, వాటి ఘమనాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించడానికి ప్రభుత్వ విభాగాల అధికారులతో సమన్వయ సాంకేతిక వేదిక ఏర్పాటు చేసుకున్నాం. 3 ఎలిఫెంట్ రాపిడ్ రెస్పాన్స్ టీం లను ఇప్పటికే ఏర్పాటు చేశాం. ఈ రాపిడ్ రెస్పాన్స్ ఒక్కో టీం లో 10 పదిమంది సిబ్బంది ఉంటారు. వీరు ఏనుగుల సంచారాన్ని, ఆ ఏనుగుల గుంపును అడవిలోకి మళ్ళించడానికి ఉన్నతాధికారుల సలహాలతో విధులు నిర్వహిస్తుంటారు.

ప్రజాశక్తి: ఏనుగుల గుంపు వలన రైతులు తీవ్ర నష్టాలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో దీనికై తీసుకుంటున్న చర్యలు వివరించండి?.

అధికారి: అడవిలో ఉండే ఏనుగుల గుంపు వాటి ఆహారం కోసం సమీపంలోని అటవీ సరిహద్దు ప్రాంతాలలో ఉన్న పంట పొలాల్లో సంచరించి ఆహారం సేకరించుకుంటాయి. సాధారణంగా ఏనుగులు ఎక్కువ మేధో శక్తిని కలిగి ఉంటాయి. ఒక్కసారి ఆహారం దొరికిన చోటుకు తిరిగి మళ్లీ వస్తుంటాయి. రైతులు ఒకసారి ఏనుగుల గుంపు వలన నష్టపోయినట్లయితే, ఆ రైతు తాను వేసిన పంటను మార్చుకోవాల్సి ఉంటుంది. అప్పుడే ఏనుగుల గుంపు వేరొక చోటికి వెళ్లే పరిస్థితులు ఏర్పడతాయి. ఏనుగుల గుంపు వలన పంట నష్టపోయిన రైతుకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే పరిహారాన్ని పెంచింది. ఇంకా పరిహార విషయంలో కేరళ రాష్ట్రంలో అనుసరిస్తున్న విధానాన్ని ఇక్కడ కూడా తీసుకురావడానికి ప్రయత్నాలు చేస్తున్నాం.

కమిషనర్ ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్: పట్టణంలోని స్థానిక పురపాలక సంఘ పరిధిలోని జంతువధ శాలలను, మాంసాహార హోటళ్లలో పురపాలక కమిషనర్ మంజునాథ్ గౌడ ఆదివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. గణతంత్ర దినోత్సవ రోజున మాంసాహార క్రయవిక్రయాలు నగరంలో నిర్వహించకూడదని ప్రభుత్వ ఉత్తర్వులు ఉండడంతో కమిషనర్ ఈ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ప్రభుత్వ ఉత్తర్వులను అతిక్రమించిన, అపరిశుభ్ర నిర్వహణ, నిల్వ ఆహార పదార్థాలు కలిగిన హోటళ్లకు జరిమానా విధించారు. ఈ తనిఖీల్లో శానిటరీ ఇన్‌స్పెక్టర్ మునస్వామి సిద్ధు, పర్యావరణ, పారిశుధ్య కార్యదర్శులు, శానిటేషన్ మేస్త్రీలు పాల్గొన్నారు.

నాగరాజుకు ఘన సన్మానం

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : త్రివేణి పిరమిడ్ ధ్యాన మందిరం చీఫ్ అడ్వైజర్ డి నాగరాజు గత 25 సంవత్సరాలుగా పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ మూమెంటు ఆధ్వర్యంలు తీసుకుని పిరమిడ్ నిర్మాణాలు, దక్షిణ మధ్య రైల్వే క్యారేజ్ రిపేర్ షాప్ లోని కార్మికులకు వారి కుటుంబ సభ్యులకు ఉచితంగా ధ్యాన కార్యక్రమాలు, శాఖాహార ప్రచారం చేస్తున్న సేవలను గుర్తించి గణతంత్ర దినోత్సవ సందర్భంగా క్యారేజ్ రిపేర్ షాప్ చీఫ్ వర్క్స్ షాప్ మేనేజర్ ఎ దేవసహాయం చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు. మరియు పిరమిడ్ మాస్టర్లు వారిని అభినందించారు.

ఉత్తమ విద్యార్థినికి సన్మానం

ప్రజాశక్తి-యర్రావారిపాలెం: మండలంలోని కూరపర్తివారిపల్లి పంచాయతీ పల్లంవారిపల్లికి చెందిన విద్యార్థిని నాగస్వరం పవిత్ర 2023-24 విద్యా సంవత్సరానికి 10వ తరగతి పరీక్షల్లో 576 మార్కులతో మండలంలో ప్రథమ స్థానం సాధించింది. ఇందుకు గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ విద్యార్థిని ఆదివారం ఘనంగా సన్మానించారు. బోడేవాండ్లపల్లి హైస్కూలులో పదవ తరగతిలో మంచి మార్కులతో రాణించి ఆదర్శంగా నిలిచినందుకు రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ అన్నాసముద్రం మధు, ఎంపీటీసీ ఈశ్వరమ్మ దంపతులు రూ.5 వేలు బహుమతిగా ఇచ్చారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ప్రథమ స్థానాలు నిలిచి ఉన్నత స్థాయికి ఎదగాలని మధు సూచించారు. విద్యార్థిని తల్లిదండ్రులు బుజ్జిబాబు, జ్యోతిని సన్మానించి మేమెంటో అందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు టిడిపి నాయకులు వెంకటేశ్వర రెడ్డి పాల్గొన్నారు.

ముగిసిన వైద్య శిబిరం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: తొట్టంబేడు మండలంలోని చియ్యవరం గ్రామంలో విష జ్వరాలు అదుపులోకి వచ్చాయి. వైద్యాధికారులు కృషితో అక్కడ సాధారణ పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో గణతంత్ర దినోత్సవం రోజు వైద్యాధికారులు శిబిరాన్ని ముగించారు. ఈ నెల 23వ తేదీన ప్రజాశక్తిలో 'జ్వరం గుప్పెట్లో చియ్యవరం' అన్న వార్త ప్రచురితమైంది. స్పందించిన జిల్లా వైద్యాధికారి బాలకృష్ణ నాయక్ ఆదేశాల మేరకు చియ్యవరంలో వైద్యులు ఐదు రోజులపాటు శిబిరాన్ని నిర్వహించారు. మొత్తం 635 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి 30 మందిని ఉన్నత వైద్యం కోసం రెఫర్ చేశారు. ప్రస్తుతం ఆ ముగ్గురు కోలుకున్నారని, గ్రామంలో ప్రస్తుతం సాధారణ పరిస్థితులు నెలకొన్నాయని డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ మృదుల వాణి, కాసరం ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారి డాక్టర్ మాధవి తెలిపారు.

పాఠశాలకు ప్రింటర్ బహూకరణ

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: బి ఎన్ కండ్రిగ మండలం పుత్తేరి ప్రాథమిక పాఠశాలకు గ్రామ సర్పంచ్ రామ్మూర్తి తనయుడు పార్థసారథి రిపబ్లిక్ డే సందర్భంగా, విద్యార్థుల సౌకర్యార్థం ప్రింటర్‌ను వారి జ్ఞాపకార్థం బహూకరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానఉపాధ్యాయులు రాజ్ కిరణ్, ఉపాధ్యాయులు మురళి, చైర్మన్ గాయత్రి, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-నాయుడుపేట : నాయుడుపేట పట్టణంలోని విన్నమాల గ్రామం నుండి కమ్మవారిపాలెం వరకు 4.30 కోట్ల రూపాయలతో తారు రోడ్డును సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల.విజయశ్రీ టిడిపి నాయకులతో కలిసి ఆదివారం శంకుస్థాపన చేశారు. రోడ్డు శంకుస్థాపన అనంతరం ఆమె మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఈ రోడ్డు నిర్మాణం చేపడుతున్నామని, సూళ్లూరుపేట నియోజకవర్గం లో అనేక రోడ్లు దుర్భర స్థితిలో ఉన్నాయని ఐదేళ్లుగా గ్రామాల్లో రోడ్లు పాడైపోయి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రతి గ్రామంలో రోడ్లను త్వరితగతిన పూర్తి చేసేందుకు శక్తి వంచన లేకుండా ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జి నెలవల సుబ్రహ్మణ్యం, మాజీ ఏఎంసి చైర్మన్ శిరసనం భేటీ విజయభాస్కర్ రెడ్డి, నాయుడుపేట మండల టిడిపి అధ్యక్షులు సన్నారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, దార్ల రాజేంద్ర మరి కొంతమంది పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈఆర్‌వో కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: తొట్టంబేడు విద్యుత్ శాఖా ఈఆర్ఓ కార్యాలయాన్ని ఆదివారం శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బద్దల వెంకట సుధీర్ రెడ్డి ప్రారంభించారు. విద్యుత్ శాఖా పాలనా సౌలభ్యం కోసం సుమారు రూ.2.25 కోట్ల వ్యయంతో ఈ కార్యాలయాన్ని నిర్మించారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని తన చేతుల మీదుగా ఈఆర్వో కార్యాలయం ప్రారంభించడం ఆనందంగా ఉందని ఎమ్మెల్యే తెలిపారు. విద్యుత్ శాఖాధికారులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ విద్యుత్ సంబంధిత సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. ఎస్ఈ సురేంద్ర నాయుడు, డీఈ వాసురెడ్డి, ఏడీలు సుధాకర్, సుబ్రహ్మణ్యం, ఏఈ బాలాజీ, టీడీపీ నేతలు గాలి మురళి నాయుడు, రావిళ్ల మునిరాజా నాయుడు పాల్గొన్నారు.

అటవీ భూముల్లో గ్రావెల్ అక్రమ తరలింపు

అడ్డుకున్న గ్రామస్తులు

ప్రజాశక్తి -పెళ్లకూరు: పెళ్లకూరు మండలంలోని పెన్నేపల్లి గ్రామం అటవీ ప్రాంతంలో గ్రామానికి కూసింత దూరంలో గ్రావెలు, రాతి బండలతో నిండిన ఓ కొండ వుంది. పెన్నేపల్లి (తిప్పని)కొండ అని పిలుస్తారు, నాలుగు రోజుల నుండి కొండ దిగువభాగాన రాత్రి పగలు తేడా లేకుండా యంత్రాల సాయంతో రోజు వందల ట్రక్కులు తరలిస్తుండడంతో సంబంధిత అధికారులు ఎవరూ పట్టించుకోకపోవడంతో ఆదివారం స్థానికులు అడ్డుకున్నారు. అనంతరం గ్రామ ప్రజలు ఫారెస్ట్ రెవెన్యూ సిబ్బందికి సమాచారం ఇవ్వగా ఫారెస్ట్ ఆఫీసర్ శ్రీనివాసులు సంఘటనా స్థలం చేరుకుని వెహికల్ అదుపులోకి తీసుకొని జిల్లా ఫారెస్ట్ ఆఫీసర్ కు సమాచారం అందించారు. జిల్లా ఫారెస్ట్ ఆఫీసర్ డివి .రమణయ్య ను ప్రజాశక్తి ప్రతినిధి వివరణ కోరగా ఆయన 20 వేలు రూపాయలు ఫైన్ వేసి వెహికల్ ను విడుదల చేసినట్లు తెలిపారు.

వాకర్స్ అసోసియేషన్ ఎన్నిక

ప్రజాశక్తి -తిరుపతి టౌన్: తిరుమల బైపాస్ రోడ్డు తిరుపతి ప్రకాశం మున్సిపల్ పార్క్ వాకర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా గోపీనాథ్, కార్యదర్శిగా పి.చంద్రకాంత్ లు ఎన్నికయ్యారు. ఆదివారం పార్క్ లో అసోసియేషన్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. టీటీడీ ఉద్యోగ సంఘాల మాజీ నాయకులు టి.దాసు, బీసీ సంఘాల నాయకులు కేశవులు ఉడయార్, జర్నలిస్ట్ కోలా లక్ష్మీపతి ల ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో అధ్యక్ష కార్యదర్శులు ఎన్నికైనట్లుగా ప్రకటించిన అనంతరం మిగిలిన కమిటీ సభ్యుల ఎన్నిక 15 రోజుల్లోగా ప్రకటించనున్నట్లు వెల్లడించారు. ప్రకాశం మున్సిపల్ పార్కులో ప్రతినిత్యం వాకింగ్ చేసే మిత్రుల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి, పార్కులో అభివృద్ధి పనులను మెరుగుపరుచుకోవాలని, నూతన వాకర్స్ కు అసోసియేషన్లో సభ్యత్వం అవకాశం కల్పించాలని వాకర్స్ నాయకులు తీర్మానించారు. ఈ సందర్భంగా గతంలో అధ్యక్షులుగా పనిచేసిన వెంకటరెడ్డి, ఎర్రం రెడ్డి లను సభ్యులు దుశ్శాలువతో సన్మానించారు. ఈ సమావేశంలో అసోసియేషన్ నాయకులు బి లక్ష్మయ్య యాదవ్, మురళీమోహన్, జగన్నాథం, రాజేశ్వరి, సుబ్బయ్య, మధుబాబు, ముని రెడ్డి, మునిబాబు, బలరామిరెడ్డి, రఘునాధ బాబు, తన్నీరు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఎమరాల్డ్స్ కళాశాలలో ఘనంగా స్పార్క్ 2025

నిరంజన్ రెడ్డికి స్పార్క్ ఆఫ్ ది 2025 అవార్డును అందిస్తున్న డైరెక్టర్లు గిరిధర్, విశ్వనాథ్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతి నగర పరిధిలోని నరసింహతీర్థం రోడ్డు మార్గం లో ఉన్న ఎమరాల్డ్స్ డిగ్రీ కళాశాలలో స్పార్క్ 2025 పోటీలను కళాశాల యాజ మాన్యం ఘనంగా నిర్వహిం చింది.కళాశాలలో ఇంటర్మీడి య ట్ విద్యార్థిని, విద్యార్థుల ఆంగ్ల భాష ప్రావీణ్యాన్ని మరింతగా పెంపొందించడానికి ప్రతిఏటా స్పార్క్ అవార్డ్స్ పేరిట పోటీలను నిర్వహిస్తున్నామని ఎమరాల్డ్స్ డైరెక్టర్లు గిరిధర్, విశ్వనాథ్ లు తెలిపారు. ఈ స్పార్క్ అవార్డు పోటీలలో పాల్గొని విద్యార్థులకు వీడియో ప్రజెంటేషన్, గ్రూప్ డిస్కషన్, ఎక్స్ టెంపర్ తదితర విభాగాలలో పోటీలను నిర్వహించామన్నారు. విద్యార్థులు విద్య అనంతరం వారికి ఉపాధి అవకాశాలను పొందడానికి, మెరుగైన ఆలోచనలను పెంపొందించుకోవడానికి ఈ పోటీలు ఎంతగానో దోహదపడతా యన్నారు. స్పార్క్ ఆఫ్ ది 2025గా నిరంజన్ రెడ్డి నిలిచి గెలుపొందాడని, ఇతనికి రూ.5 వేల రూపాయల నగదు బహుమతిని, ద్వితీయ స్థానంలో డింపుల్ కారుణ్య, తృతీయ స్థానంలో సుదేవి నిలిచి నగదు బహుమతులను అందుకున్నారు. ఈ పోటీల న్యాయ నిర్ణేతలుగా పాల్ సుధాకర్, సైమన్ శ్రీహరిలు వ్యవహరించగా, కళాశాల ఉపసంచాలకులు మునిరత్నం, జానకిరామ్, శ్రీనివాసులు, పార్థసారథి, నాథముని, ప్రిన్సిపాల్ మదనమోహన్, భానుకిరణ్ పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి: సిపిఎం

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి -నాగలాపురం: ఫిబ్రవరి 1,2,3 తేదీలలో నెల్లూరులో నిర్వహించనున్న సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ పోస్టర్‌ను నాగలాపురం సుందరయ్య కాలనీలో సిపిఎం నాయకులు ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడవ తేదీన నెల్లూరులో జరిగే సిపిఎం బహిరంగ సభకు పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బృందా కారత్, ఎంఏ బేబీ, బీవీ రాఘవులు , రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు కేంద్ర కమిటీ సభ్యులు పి మధు, ఎంఏ గఫూర్ తదితర అగ్ర నేతలు పాల్గొంటారని ఈ సభలకు నాగలాపురం మండలం నుంచి ప్రజలు, కార్మికులు, కర్షకులు, కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు అముదా, సుబ్బమ్మ, గౌస్యాబీ, అమృత ,రాణి పాల్గొన్నారు.

ఓజిలి లో

ఓజిలి : సిపిఎం 27 వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు బివి రమణయ్య పిలుపునిచ్చారు. ఓజిలి గ్రామంలో ఆదివారం సిఐటియు ఆటో యూనియన్ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు బి.వి.రమణయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు విద్యుత్ చార్జీలు ట్రూ అప్ ఛార్జీలు తగ్గించాలంటూ ధర్నాలు చేసి అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని కల్ల బొల్లి మాటలు చెప్పిన కూటమి ప్రభుత్వం మాట నిలబెట్టుకోకుండా స్మార్ట్ మీటర్లు యథేచ్ఛగా బిగిస్తూ ప్రజలపై మరింత భారాన్ని మోపే దిశ గా అడుగులు వేస్తుండడం దుర్మార్గమన్నారు. రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం ఆటో స్టాండ్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా షేక్ మహబూబ్ బాషాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పసుపులేటి శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు ఏ సుబ్రహ్మణ్యం, కార్యదర్శి షేక్ జంషీద్ అహ్మద్, సహాయ కార్యదర్శి ఎం మహేష్, ట్రెజరర్ యం గౌతం కృష్ణ తోపాటు మరో ఏడు గురు కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

అధికారులకు ఉత్తమ అవార్డులు

కోట తహశీల్దారు జయజయరావు

ప్రజాశక్తి -కోట : కోట మండల తహశీల్దార్ కటారి జయ జయ రావుకు జిల్లా స్థాయిలో ఉత్తమ తహశీల్దారుగా ఎంపిక కావడంతో ఆదివారం తిరుపతిలో గణతంత్ర దినోత్సవం వేడుకల సందర్భంగా తిరుపతి కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ చేతుల మీదుగా తహశీల్దారు ప్రశంసాపత్రం అందుకున్నారు. ఇటీవలే ఆయన కోట తహశీల్దారుగా బదిలీపై వచ్చిన ఆయన సేవలకు గుర్తింపుగా ఉత్తమ అవార్డును అందుకోవడంతో మండల నాయకులు , అధికారులు, ప్రజలు తహశీల్దారుకు అభినందనలు తెలిపారు.

ఏకొల్లు తన్మయి

కోట : కోట మండలంలోని కోట సచివాలయం 2 వెల్ఫేర్ అసిస్టెంట్లు ఏకొల్లు తణ్మయి గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్, సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనన్, గూడూరు డిఎస్పీ గీతా కుమారిల చేతుల మీదగా ప్రశంసా పత్రం అందుకున్నారు. కోట ఎంపీడీవో ఏకొల్లు వేణుకు వై తన్మయి కుమార్తె కావడం విశేషం. ఈ సందర్భంగా మండలంలోని సచివాలయ ఉద్యోగులు, కుటుంబ సభ్యులు స్నేహితులు తణ్మయికి అభినందనలు తెలిపారు.



చిన్నగొట్టిగల్లు తహశీల్దారు

చిన్నగొట్టిగల్లు: చిన్నగొట్టిగల్లు తహశీల్దారు కె జనార్దనరాజుకు ఉత్తమ తహశీల్దారు అవార్డు వరించింది. కలెక్టరు చేతులు మీదుగా ఆయన ఈ అవార్డు అందుకున్నారు. మండల ఉద్యోగులు, మండల నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

శ్రీకాళహస్తి: ప్రాథమిక సహకార బ్యాంకు ద్వారా ప్రజలకు విశేష సేవలందించినందుకు తొట్టంబేడు మండలం తంగేళ్ల పాలెం ప్రాథమిక సహకార బ్యాంకు సీఈవో పి. చిరంజీవి రెడ్డి ఉత్తమ సీఈఓ గా అవార్డును కలెక్టర్ వెంకటేశ్వర్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా చిరంజీవి రెడ్డికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

సీఈవో పి చిరంజీవి రెడ్డి

గూడూరు టౌన్ : గూడూరు మండల పరిధిలోని మిట్టత్మ కూరు గ్రామ సచివాలయ పంచాయతీ సెక్రటరీ పెద్ద మస్తానయ్య, కొండగుంట డిజిటల్ అసిస్టెంట్ శివ లకు విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచినందుకు సబ్ కలెక్టర్, ఎమ్మెల్యే చేతుల మీద ప్రశంసా పత్రాలను అందుకున్నారు. ఎంపీడీవో మధుసూదన్ రావు వారిని అభినందించారు.

బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్ఐ విశ్వనాథ నాయుడు కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ఎస్ఐగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు ప్రశంసించారు.



బిఎన్ కండ్రిగ ఎస్ఐ

యర్రావారిపాలెం: మండలంలోని ఎల్లమంద గ్రామ పంచాయతీ సచివాలయంలో వీఆర్వో గా విధులు నిర్వహిస్తున్న ధనలక్ష్మికి కలెక్టర్ వెంకటేశ్వర్ చేతుల మీదుగా ఉత్తమ సేవలు అందించినందుకు ఉత్తమ ప్రశంసా పత్రం అందుకున్నారు.

యర్రావారిపాలెంలో

కేవీబి పురం: వీబి పురం మండల తహశీల్దారు ముని రత్నం కలెక్టర్ వెంకటేశ్వర్ చేతుల మీదుగా ఉత్తమ సేవ ప్రశంసా పత్రం అందుకున్నారు.

శ్రీకాళహస్తి రూరల్: శ్రీకాళహస్తి మండలం ఎంపీడీవో ఉత్తమ అవార్డును కలెక్టర్ చేతుల మీదుగా అందుకున్నారు. శ్రీకాళహస్తి మండలానికి ఎంపీడీవో గా విధులు నిర్వహిస్తున్న 18 నెలల కాలంలో మూడుసార్లు ఉత్తమ ఎంపీడీవో అవార్డు అందుకోవడం విశేషం.

తిరుపతి టౌన్: ఎన్టీఆర్ తెలుగు గంగ ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ మల్లికార్జున్ రెడ్డికి 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర చేతులమీదుగా ఆయనకు ప్రశంస పత్రం అవార్డును అందించారు. మల్లికార్జున్ రెడ్డి ఎన్టీఆర్ తెలుగు గంగ ప్రాజెక్టుతో పాటు హంద్రీనీవా ప్రాజెక్టులు పనులు వేగవంతంగా చేస్తూ ఉండడం, బాలాజీ రిజర్వాయర్ మల్లీమడుగు రిజర్వాయర్ పనులు పురోగతి సాధించడంతో ఆయన సేవలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ప్రశంస పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి అర్బన్ ఎస్పీ హర్షవర్ధన్ రాజు. జేసీ శుభం బన్సల్ పల్గొన్నారు.

అధికారుల సేవలకు ప్రశంసలు

తిరుపతి(మంగళం): విధి నిర్వహణలో విశిష్ట సేవలను అందించిన పలువురు ప్రభుత్వ విభాగాల అధికారులకు జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పోలీస్ ఫరేడ్ మైదానంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రశంసా పత్రాలను అందించారు.

అటవీ శాఖ విభాగంలో జిల్లా అటవీశాఖ కార్యాలయం పరిపాలన అధికారి మాధవ రెడ్డికి, పనబాకం ఎఫ్ఆర్ఓ మాధవి, తిరుపతి రేంజ్ ఎఫ్ఆర్ఓ సుదర్శన్ రెడ్డి, అటవీశాఖ కంబకం విభాగం అధికారి దేవరాజులుకి, నేపియర్ సౌత్ బీట్ ఎఫ్బిఓ శ్యాముల్ కి కలెక్టర్ ప్రశంసా పత్రాలను అందించి అభినందించారు.

జిల్లా అధికారుల జాబితాలో డిఆర్డిఏ పిడి శోభన్ బాబుకి ఫ్లెమింగో ఫెస్టివల్ విజయవంతంలో భాగస్వామ్యులు అయినందుకు, శాఖ పరంగా ఉత్తమ సేవలను అందించినందుకు గాను కలెక్టర్ ప్రశంసా పత్రాన్ని అందించారు.

జలవనరుల శాఖలో ఏఈఈ లక్ష్మీదుర్గ(టిజిపి అండ్ జిఎన్ఎస్ఎస్) తిరుపతి సర్కిల్ కు విశిష్ట సేవలను అందించినందుకు గాను కలెక్టర్ ప్రశంస పత్రాన్ని అందించారు.

తిరుపతి అర్బన్ తహశీల్దార్ కార్యాలయం లీగల్ సెల్లో డిప్యూటీ తాహశిల్దార్ గా విధులు నిర్వహిస్తున్న పాడి రేఖకు కలెక్టర్ ప్రశంస పత్రాన్ని అందించారు.



ప్రశంసాపత్రాలు అందుకుంటున్న అధికారులు

సిపిఎం, సిఐటియు ర్యాలీ

ప్రజాశక్తి - గూడూరు టౌన్: గణతంత్ర దినోత్సవం సందర్భంగా కోర్టు మాయాబజార్ వాటర్ ట్యాంక్ అంబేద్కర్ బొమ్మ నందు రాజ్యాంగ పీఠిక నుచదివి ప్రమాణం చేయించడం జరిగింది. అందరి దగ్గర భారత రాజ్యాంగాన్ని రక్షిస్తామని కాపాడుతామని లౌకికవాదానికి కట్టుబడి ఉంటామని ప్రమాణం చేయించారు. భారత రాజ్యాంగాన్ని రక్షించండి కాపాడండి లౌకిక వాదాన్ని కాపాడండి అంటూ నినాదాలు చేస్తూ ఆదివారం సిపిఎం సిఐటియు ఆధ్వర్యంలో భారత రాజ్యాంగం ప్రమాదంలో పడిందని దాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ప్రజలందరదని అన్నారు. అంబేద్కర్ రాసినటువంటి రాజ్యాంగం చాలా గొప్పదని అన్నారు. విభిన్న మతాలు విభిన్న జాతులు ,కులాలు వివిధ ప్రాంతాలు వారు అందరూ అన్నదమ్ముల్లాగా కలిసిమెలిసి ఉండే విధంగా రాజ్యాంగం లో పొందుపరిచి ఉన్నారని అన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మత విద్వేషాలను రెచ్చగొట్టే పని చేస్తుందని అన్నారు. గత 10 సంవత్సరాల కాలంలో రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని అన్నారు. రైతులను కూలీలుగా మార్చే పని చేస్తున్నారని అన్నారు. రైతు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర లేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అన్నారు. రైతు ఆత్మహత్యలకు పాల్పడడానికి ధరలు ఆకాశాన్ని అంటడానికి ప్రభుత్వ విధానలే కారణమని అన్నారు.కార్మిక చట్టాలు అన్ని కుదించివేశారని అన్నారు. బ్రిటిష్ కాలంలో పోరాడి సాధించుకున్న చట్టాలను కూడా రద్దు చేశారని అన్నారు.లేబర్ కోడ్స్ తీసుకురావడం జరిగిందని అన్నారు. లేబర్ కోడ్స్ ని అమలు చేయాలనే ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం చేస్తుందని అన్నారు. ఈ లేబర్ కోడ్స్ వల్ల కార్మిక చట్టాల్లో గతంలో సాధించుకున్న హక్కులన్నీ కూడా వర్తించవని అన్నారు. లేబర్ కోడ్స్ ను రద్దు చేసే వరకు ఎంతైనా పోరాటం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. సెక్యులరిజాన్ని కాపాడాలని అన్నారు. రాజ్యాంగానికి పొంచి ఉన్న ప్రమాదాన్ని పసిగట్టి రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు అన్ని వర్గాల ప్రజలు ఏకం కావాలని అన్నారు ఈ ఆపరేటివ్ వ్యవస్థను ధ్వంసం చేసే కేంద్ర ప్రభుత్వ నేషనల్ కో ఆపరేటివ్ పాలసీని వెనక్కు తీసుకోవాలి. వ్యవసాయ రంగంలోకి కార్పొరేట్ కంపెనీల చొరబాటుకు అవకాశం ఇచ్చే డిజిటల్ అగ్రిమిషన్ విధానాన్ని రద్దుచేయాలి. ఉపాధి హామీ పథకాన్ని బలపరచాలని, రోజు వేతనం రూ. 600లు, 200 రోజులు పని అమలు చేయాలి. ఈ ర్యక్రమంలో గూడూరు ప్రాంతీయ నియోజకవర్గం కార్యదర్శి జోగి శివకుమార్ పాల్గొన్నారు.

ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతి-కరకంబాడి మార్గంలోని శ్రీరామ ఇంజనీరింగ్ కళాశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలను వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. వాసు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కళాశాల అకాడమిక్ డైరెక్టర్ మన్నెం అరవింద్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ మన్నెం రామిరెడ్డి, డైరెక్టర్ మన్నెం రామసుబ్బారెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు. తిరుపతి నగర పరిధిలోని కపిలతీర్థం వద్ద గల జిల్లా అటవీశాఖ కార్యాలయంలో డీఎఫ్ఓ వివేక్ జాతీయ జెండాను ఎగురవేశారు. తిరుపతి జిల్లా పరిధిలోని రేంజ్ ఆఫీసర్లు సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు. మంగళం పరిధిలోని తిరుమల నగర్, మంగళం, రణధీరపురం, సప్తగిరి కాలనీ, న్యూ మంగళం పంచాయతీ గ్రామ సచివాలయాలలో ఆయా సర్పంచులు, కార్యదర్శులు జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో స్థానిక టిడిపి, వైసిపి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అలానే ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో పాఠశాల నిర్వాహకులు, ప్రధానోపాధ్యాయులు గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేశారు. విద్యార్థులకు గణతంత్ర దినోత్సవ విశిష్టతను తెలుపుతూ పలు ఉపన్యాసాలను చేశారు. తిరుపతి టాస్క్ ఫోర్స్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎస్పీ శ్రీనివాస్ జాతీయ జెండాను ఎగురవేశారు. టాస్క్ ఫోర్సు కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి రూరల్: మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఆదివారం ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జడ్పిటిసి వెంకటసుబ్బారెడ్డి పాల్గొన్నారు.మొదటగా జాతీయ జెండాను ఆవిష్కరించి జెండాకు ప్రతి ఒక్కరు వందనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంతోమంది మహానుభావుల త్యాగఫలమే మనం ఈరోజు అనుభవిస్తున్నామని వారిని నిత్యం స్మరించుకుంటూ వారు చూపిన మంచి మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని అన్నారు. అలాగే భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యాలయ సిబ్బంది ఈశ్వర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రపురం: రామచంద్రాపురం మండలంలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు కార్యాలయాలలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం మువ్వన్నెల జాతీయ జెండాలు రేపరెపలాడాయి. చంద్రగిరి తాహా శీల్దార్ కార్యాలయంలో తాహా శీల్దారు కే వెంకటరమణ జాతీయ జెండాను ఆవిష్కరించి సిబ్బందితో కలిసి వందనం చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఇందిరమ్మ త్రివర్ణ పతాకాన్ని ఎగరవేసి వందనం చేశారు సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ ఎం నిరంజన్ బాబు మూడు రంగుల ముచ్చటైన జాతీయ జెండాను ఆవిష్కరించి ,విద్యార్థులు సిబ్బందితో కలిసి గౌరవ వందనం చేశారు. మండల పోలీస్ స్టేషన్లో ఎస్సై రామాంజనేయులు ఆధ్వర్యంలో రిపబ్లిక్ డే ఘనంగా జరిగింది. మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈఓ లు మార్కండేయ నాయుడు, జయ వేలు లు బువ్వెనల జెండాను ఎగురువేశారు. కుప్పం బాదూరు విద్యుత్ సబ్‌స్టేషన్ లో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి గిరి త్రివర్ణ పతాకాన్ని ఎగురువేసి వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్లు ఎం అన్వర్ భాష, అమృత, మండల సర్వేయర్ రమేష్ బాబు, ఎంపీపీ ఏవి బ్రహ్మానందరెడ్డి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE PUTTUR
I.A.No.682 /2023,
O.S.No. 119 /2008

K.C. Divya, D/o K. Chandrababu Naidu ....Petitioner/Plaintiff

Vs

K. Chandrababu Naidu and others ....Respondents

Notice to Respondents No.5 and 6

R5. S. Somprakash, S/o S. Ramakrishna Sathya Gnana Nagar, Avilala, Tirupathi Rural.

R6. R. Paramajyothi Prameela, W/o C. Krishnaiah, D.No.3-27, Avilala Village, Tirupathi Rural.

Please take that the above Case stands posted to 29-1-2025 for your appearance. Do appear and file your Objection at 10.30A.M, in the above mentioned Court, else, the matter will be decided ex-parte.

Date of hearing : 29-1-2025

T.M. Purushotham
Advocate, Tirupati.

క్రైం న్యూస్

కూతురిపై లైంగిక దాడి

పోక్సో కేసు నమోదు

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: కూతురు వరసైన చిన్నారిపై లైంగిక దాడికి పాల్పడిన వ్యక్తిపై పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం మేరకు.. తిరుపతి రూరల్ మండలం మల్లాంగుంట గ్రామంలో ఈశ్వర్ రెడ్డి (32) భర్తను వదిలేసిన వివాహితను ఆరు నెలలు క్రితం వివాహం చేసుకున్నాడు. వివాహితకు 12 సంవత్సరాల వయసు వున్న కుమార్తె వుంది. ఈనెల 12వ తేదీ ఈశ్వర్ రెడ్డి భార్య మొదటి భర్త కుమార్తె బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఈ విషయాన్ని కుమార్తె తల్లికి చెప్పింది. దీంతో బాలిక తల్లి ఫిర్యాదు మేరకు ఎంఆర్ పల్లి పోలీసులు నిందితుడిపై పోక్సో కేసు నమోదు చేశారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

15 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): శేషాచల అడవుల నుండి అక్రమంగా తరలిస్తున్న 15 ఎర్రచందనం దుంగలను అటవీ శాఖ అధికారులు స్వాధీనం చేసుకొన్నారు. తిరుపతి రేంజి ఆఫీసర్ సుదర్శన్ రెడ్డికి అందిన రహస్య సమాచారం మేరకు మామండూరు సెక్షన్ అధికారులతో కలిసి ఆదివారం తెల్లవారుజామున రేణిగుంట పరిధిలో వాహన తనిఖీలను నిర్వహించారు. క్వాలిస్ వాహనం అది వేగంగా రావడానికి గమనించి వాహనాన్ని నిలిపే ప్రయత్నం చేయగా అటవీశాఖ అధికారులను గమనించిన స్మగ్లర్లు కారును విడిచిపెట్టి పారిపోయారన్నారు. ఆ కారును పరిశీలించగా 446 కేజీల 15 ఎర్రచందనం దుంగలు గుర్తించామన్నారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని రేంజ్ ఆఫీసర్ సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఈ దాడులలో డిప్యూటీ రేంజ్ అధికారి గౌస్ కరీం, మామండూరు సెక్షన్ ఎఫ్బిఓలు శరవణ కుమార్, సుబ్రహ్మణ్యం, జాన్ శ్యాముల్ పాల్గొన్నారు.

మహిళల అభ్యున్నతికి కృషి: ఎమ్మెల్యే

ప్రజాశక్తి -రామచంద్రపురం : మహిళల అభ్యున్నతికి ఆర్థిక స్వావలంబనకు కూటమి ప్రభుత్వం ఎంతో కృసి చేస్తోందని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. రామచంద్రాపురం మండలం కుప్పం బాదురు గ్రామానికి చెందిన డ్వాక్రా సభ్యురాలు వాణి అనే మహిళకు ఉన్నతి పథకం ద్వారా ఆటోను ఎమ్మెల్యే నాని ఆదివారం అందించారు. ఉన్నతి స్కీం ద్వారా 0 వడ్డీతో 3.50 లక్షల రూపాయలతో నూతన ఆటోను ప్రభుత్వం మంజూరు చేసింది.ఆటోను స్వయంగా నడిపిన అనంతరం డ్వాక్రా మహిళ వాణికి ఆటోకు సంబంధించిన పత్రాలు, తాళాలను ఎమ్మెల్యే పులివర్తి నాని అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ మహిళల ఆదాయం కుటుంబ జీవనానికి చేయూతనిస్తుందని చెప్పారు. ఈ పథకాన్ని మహిళలు చక్కగా వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తిరుమలరెడ్డి మాజీ మండల అధ్యక్షుడు తానికొండ కేశవులు నాయుడు, చేకూరి జనార్దన్ చౌదరి, కోరా హరి ప్రసాద్,ధనుంజయులు, ముద్దు కృష్ణారెడ్డి,ఎస్సీ సెల్ తగీరు మధు,లెక్కల దినేష్, శేఖర్, వెలుగు ఏపీయం గురుమూర్తి, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి -రామచంద్రాపురం: మండలంలోని రావిళ్లవారి పల్లె గ్రామంలో రామకృష్ణమ నాయుడు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు చిట్టిబాబు నాయుడు, శ్రీకాంత్ మూడు లక్షల రూపాయల తో 9 అడుగుల నందమూరి తారక రామారావు విగ్రహాన్ని ఏర్పాటు చేసిన విగ్రహాన్ని ఎమ్మెల్యే పులివర్తి వెంకట మణి ప్రసాద్ (నాని) ఆవిష్కరించారు. ఆదివారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆవిష్కరణకు వచ్చిన ఎమ్మెల్యే పులివర్తి నానికి స్థానిక టిడిపి నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం పులివర్తి నాని మాట్లాడుతూ దేశంలోనే తెలుగు జాతికే గుర్తింపు తెచ్చిన వ్యక్తి నందమూరి తారకరామారావు విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధినేత తిరుమలరెడ్డి, జనార్దన్ చౌదరి, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి,రావిళ్ళ గిరినాయుడు, మాజీ సర్పంచ్ మధు నాయుడు, హరి, మాజీ ఎంపీపీ కేశవులు నాయుడు, మధుసూదన్ నాయుడు, ఎన్ చిన్నబాబు, మధుసూదన్ రెడ్డి, కమలాకర్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, ధనంజయ రెడ్డి, గిరిధర్ రెడ్డి, మురళీమోహన్ నాయుడు, తానికొండ రెడ్డప్ప నాయుడు, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

IN THE COURT OF CIVIL JUDGE (JUNIOR DIVISION), NAGARI
O.S.No. 14 /2023

BETWEEN:-
Canara Bank. Nagari Branch,
Nagari, Chittoor Dist. Rep by its
Branch Manager ....PLAINTIFF
AND:-
M.A.Arul ....DEFENDANT

SUMMONS TO THE DEFENDANT

To M.A.Arul, S/o M.Ananda Reddy, Residing at Door No.1-143, Karur Village, Pichatur Mandal, Tirupathi Dist.

Please take summons that, the plaintiff filed the suit for recovery of loan debt in the above Hon'ble court against you and the above suit is posted for your appearance. So, please to be attend on 31/01/2025 at 10-30 A.M. before the above Hon'ble court either in person or through your advocate, failing which the matter will be decided exparte against you on your absence.

This is the order of the above Hon'ble court.

Sd/-
D.DAMODAR REDDY
ADVOCATE PUTTUR

వెంకటగిరి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P.No. 32/2023
O.S. 64/2021

మెట్టుకూరు కోటీశ్వరరెడ్డి ...డి. హెచ్. ఆర్.
VS
అలిమిలి రత్నం ఆచారి ...జె. డి. ఆర్.

వేలం ప్రకటన

డిక్రీ హోల్డరు బాకి రాబట్టుకొనుటకు జడ్జిమెంట్ డెటారుకు చెందిన కింద కనబరిచిన షెడ్యూలులో కనబరిచిన ఆస్థిని 10-02-2025 తేది పై కోర్టులో ఉదయం 10.30గంటల నుండి బహిరంగ వేలము వేయబడును. షెడ్యూలు దాఖల ఆస్థిని కొనదలచిన వారు వేలంపాటలో పాల్గొని సదరు ఆస్థిని కొనవచ్చును.

షెడ్యూలు

తిరుపతి జిల్లా - వెంకటగిరి మున్సిపాలిటి- బొప్పాపురం- సర్వేనెం-124-బి లో బొప్పాపురం సాలికాలనీ డోర్ నెం.4-163 అసిసెస్‌మెంట్ నెంబరు 1127001562, ఆర్.సి.సి. మిద్దెయిల్లు మరియు ఎ.సి.సి. రేకుల ఇల్లు మరియు స్థలమునకు కలిసి హద్దులు

హద్దులు

తూర్పు :మెటల్‌రోడ్డు
ఉత్తరం : సిమెంట్ రోడ్డు
పడమర : పప్పు పార్వతమ్మ ఇళ్లు
దక్షిణం : కోటపాటి బ్రాహ్మణి ఇళ్లు

విస్తీర్ణం

తూ॥ప॥ 52 అడుగులు, ఉ॥ద॥ 29 అడుగులు విస్తీర్ణం 1508 చ॥అ॥ లేక 167.55 చ॥గ॥ లేక 20.94 అంకణముల ఖాళీ స్థలములో నిర్మించిన 609 చ॥అ॥, ఆర్.సి.సి. మిదె ఇళ్ళు మరియు 252 చ॥అ॥ ఎ.సి.సి.రేకుల ఇళ్ళుతో సహా.
డి. హెచ్. ఆర్. విలువ రూ.19,00,000/-
అమీనా విలువ రూ.20,00,000/-

ఇట్లు
బీరం మురళీకృష్ణ
బీరం రామదాసు
చెన్నూరు బాలసుబ్రమణ్యం
డిక్రీ హోల్డర్ అడ్వకేట్స్
వెంకటగిరి-9440773019